ప్రజాశక్తి
బుధవారం 9 ఏప్రిల్ 2025
5
విజయనగరం

బొబ్బిలిలో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు, మహిళలు

ఎమ్మెల్యేను కలిసేందుకు వచ్చిన బాధిత మహిళలు

బొబ్బిలి మండలం అలజంగిలో డ్వాక్రా మహిళలు పొదుపు చేస్తున్న సొమ్మును గ్రామ విఒఎ స్వాహా చేసిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామంలో 108 డ్వాక్రా గ్రూపులు ఉండగా ఒక్కొక్క గ్రూపు నుంచి రూ.90వేల నుంచి రూ.2 లక్షలు వరకు విఒఎ, గతంలో పని చేసిన వెలుగు సిబ్బంది పొదుపు సొమ్ము, రుణాలకు చెల్లిస్తున్న సొమ్మును స్వాహా చేసినట్లు ఆరోపిస్తున్నారు. ఈనేపథ్యంలో తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కలిసినా న్యాయం జరగలేదని మహిళలు వాపోతున్నారు. దీంతో మంగళవారం బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే బేబినాయనను కలవడంతో న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

పొదుపు సంఘాల సొమ్ము స్వాహా

- 108 గ్రూపుల నుంచి రూ.3కోట్లు వరకు మోసం
- బ్యాంకుకు చెల్లించకుండా ఎగ్గొట్టిన విఒఎ, వెలుగు సిబ్బంది
- న్యాయం చేయాలని మహిళలు డిమాండ్

ప్రజాశక్తి-బొబ్బిలి

అలజంగిలో 108 పొదుపు సంఘాలు ఉన్నాయి. ఒక్కొక్క సంఘం నుంచి రూ.90వేలు నుంచి రూ.2లక్షల వరకు విఒఎ, గతంలో పని చేసిన వెలుగు అధికారులు స్వాహా చేశారని మహిళలు ఆరోపించారు. గణపతి పొదుపు సంఘం నుంచి రూ.1.97లక్షలు, శ్రీఅంజనేయ గ్రూపు నుంచి రూ.1.70లక్షలు, సత్యసాయి గ్రూపు నుంచి రూ.1.80లక్షలు, నుకాలమ్మ పొదుపు సంఘం నుంచి రూ.90వేలు, కల్కి భగవాన్ నుంచి రూ.1.50లక్షలు, గణేష్ గ్రూపు నుంచి రూ.1.10లక్షలు వరకు స్వాహా చేసినట్లు గ్రూపు సభ్యులు చెబుతున్నారు. ఇలాగే ప్రతి గ్రూపు నుంచి రూ.2లక్షల వరకు స్వాహా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

న్యాయం చేయాలని బేబినాయనకు వినతి

పొదుపు సొమ్ము స్వాహా చేసిన వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని డ్వాక్రా మహిళలు ఎమ్మెల్యే బేబినాయనను కోరారు. మంగళవారం కోటలో ఎమ్మెల్యేను కలిసి జరిగిన విషయాన్ని చెప్పారు. పిల్లల కోసం దాచుకున్న సొమ్మును తినేశారని వారంతా ఆవేదన వ్యక్తం చేశారు. తమరు స్పందించి న్యాయం చేయాలని బేబినాయనను కోరగా ఎపిఎం భాగ్యలక్ష్మికి ఫోన్ చేసి డ్వాక్రా మహిళలకు న్యాయం చేయాలని ఆదేశించారు.

లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే దర్యాప్తు చేస్తాం

అలజంగిలో పొదుపు సంఘాలలో అవినీతి జరిగినట్లు ఇప్పటి వరకు తమకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు రాలేదని ఎపిఎం పక్కి భాగ్యలక్ష్మి అన్నారు. పొదుపు సంఘాల సొమ్ము స్వాహాపై దర్యాప్తు చేయాలని ఎమ్మెల్యే బేబినాయన ఆదేశించారని చెప్పారు. గ్రూపు సభ్యులు కూడా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే ఏ గ్రూపులో ఎంత అవినీతి జరిగిందో నిర్ధారణ చేసి మహిళలకు న్యాయం చేస్తామని చెప్పారు.

మా గ్రూపు నుంచి రూ.1.97లక్షలు తినేశారు

గణపతి పొదుపు సంఘం నుంచి రూ.1.97లక్షలు తినేశారు. ప్రతినెలా పొదుపు, రుణాలు సొమ్ము క్రమం తప్పకుండా చెల్లిస్తే ఒక నెల బ్యాంక్‌కు కట్టి రెండు నెలలు కట్టకుండా తినేశారు. మాకు న్యాయం చేయాలి.

బెవర రాజ్యలక్ష్మి, గణపతి పొదుపు సంఘం

బ్యాంకుకు వెళ్తే గ్రామంలో కట్టమని పంపించేసారు

పొదుపు, రుణాల సొమ్ము ఆంధ్రా బ్యాంక్ (ప్రస్తుతం యూనియన్ బ్యాంక్)కు వెళ్తే గ్రామంలో ఉన్న బ్యాంక్ పాయింట్ వద్ద కట్టాలని డబ్బులు తీసుకోకుండా తిరిగి బ్యాంక్ అధికారులు పంపించేశారు. అవినీతిలో బ్యాంకు అధికారులకు భాగస్వామ్యం ఉన్నట్లుంది.

పొట్నూరు రమణమ్మ, సత్యసాయి గ్రూపు

మా కష్టార్జితాన్ని తినేశారు

కష్టపడి పని చేసి సంపాదించిన సొమ్మును విఒఎ, గతంలో పని చేసిన వెలుగు సిబ్బంది, బ్యాంక్ అధికారులు కలిసి స్వాహా చేశారు. పిల్లల భవిష్యత్ కోసం పొదుపు చేసుకున్న సొమ్మును స్వాహా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలి.

సత్తారపు సింహాచలం, కల్కి భగవాన్ గ్రూపు

గ్యాస్, పెట్రోల్ ధరల పెంపుపై

సిపిఎం నిరసనలు

విజయనగరంలో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు, ప్రజలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యాన జిల్లా వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. పలుచోట్ల గ్యాస్ సిలిండర్లతో ప్రజలు నిరసనలు తెలిపారు. విజయనగరంలోని జొన్నగుడ్డి జంక్షన్‌లో సిపిఎం ఆధ్వర్యాన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రెడ్డి శంకరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలపై బాదుడు కార్యక్రమం ప్రారంభించింద న్నారు. ఎప్పుడూ లేని విధంగా ఒక్కసారిగా రూ.50 గ్యాస్ ధర పెంచిందన్నారు. మరో పెట్రోల్, డీజిల్ లీటరుకు 2 రూపాయలు పెంచి ప్రజలపై భారం వేసిందన్నారు. ఇప్పటికే పెరిగిన విద్యుత్ ఛార్జీలు కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెట్రో ధరలు పెంచడం వల్ల నిత్యావసర సరుకుల ధరలు కూడా పెరుగుతాయని అన్నారు. వెంటనే పెంచిన గ్యాస్, పెట్రోల్.,డీజిల్ ధరలు తగ్గించాలని లేకుంటే ప్రభుత్వాలకు తగిన బుద్ధి ప్రజలు చెబుతారని హెచ్చరించారు. ధర్నాలో హరీష్ తదితరులు పాల్గొన్నారు.

వేపాడ: పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరిం చాలని డిమాండ్ చేస్తూ బొద్దాంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు చల్లా జగన్ మాట్లాడుతూ గృహ అవసరాలకు ఉపయోగించే సిలిండర్లకు 50 రూపాయలు పెంచడం దారుణమన్నారు. కార్యక్రమంలో శ్యాం, గంగులు కార్మికులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి : పట్టణంలో మోడీ నీకొక దండం అంటూ వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శంకర్రావు మాట్లాడుతూ కేంద్రం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించు కోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి. శంకరరావు, నాయకులు జి. శంకరరావు, ఎం.పద్మ డిమాండ్ చేశారు. ప్రజల ఆదాయాలు రోజురోజుకీ దిగజారిపోతున్నా యని, కార్మికుల వేతనాలు పెరగడం లేదని కూలి దొరక్క ప్రజలు పూటగడమే కష్టమవుతున్న పరిస్థితుల్లో మోడీ ప్రభుత్వం గ్యాస్ ధర పెంచడం దుర్మార్గమని అన్నారు.

శృంగవరపుకోట: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై తీవ్ర భారాలు మోపుతున్నాయని సిపిఎం నాయకులు గాడి అప్పారావు, మద్దిల రమణ అన్నారు. దేవిబొమ్మ కూడలిలో సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో చెలికాని ముత్యాలు, రాము, చందు, సన్యాసిరావు, బాలకృష్ణ, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

పూసపాటిరేగ : గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించు కోవాలని పూసపాటిరేగ బ్రిడ్జి సెంటర్‌లో నిరసన తెలిపారు. సిపిఎం నాయకులు బి సూర్య నారాయణ మాట్లాడుతూ భారాలు నిరసనగా ప్రజలంతా ఉద్యమించా లన్నారు. వాళ్లే సూర్యనారాయణ, పి.మహేష్, డి.సంతోష్, పాల్గొన్నారు.

గజపతినగరం : పెరిగిన గ్యాస్, పెట్రోల్ ధరలకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యాన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు జి.శ్రీనివాస్, ఆర్.రాములు మాట్లాడారు. వెంటనే పెంచిన ధరను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు హరికృష్ణవేణి, స్థానికులు బాలి రమ, పంచల నారాయణమ్మ, దాసరి సత్యంతదితరులు పాల్గొన్నారు

మెంటాడ మండలం లోతుగెడ్డలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు సిహెచ్ కృష్ణవేణి మాట్లాడారు. రాములమ్మ, ఎస్.పావని, సింహాచలం, కృష్ణవేణి, లక్ష్మీ పాల్గొన్నారు.

బొద్దాంలో రాస్తారోకో చేస్తున్న సిపిఎం శ్రేణులు

సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్

పన్నుల వసూళ్లపై దృష్టి పెట్టండి

పిజిఆర్ఎస్ వినతులు పెండింగ్ ఉండకూడదు

జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్

ప్రజాశక్తి-విజయనగరం

నీటి పన్ను వసూళ్లపై దృష్టి సారించాలని రెవెన్యూ అధికారులను జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ ఆదేశించారు. తహశీల్దార్లు, ఆర్ఎస్‌డిటిలు, మండల సర్వేయర్లతో కలెక్టరేట్ లో మంగళవారం రెవెన్యూ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటిపన్ను, పిజిఆర్ఎస్ గ్రీవెన్స్, 22ఎ పెండింగ్ దరఖాస్తులు, రీవెరిఫికేషన్ ఆఫ్ హౌస్ సైట్స్, రెగ్యులరైజేషన్ ఆఫ్ హౌస్ సైట్స్, హౌస్ సైట్స్ అసైన్మెంట్, ఫ్రీ హోల్డు, స్టటస్, ఎపిసేవా సర్వీసెస్, రిసర్వే రెండవ దశపై మండలాల వారీగా తహశీల్దార్లతో సమీక్షించారు. పిజిఆర్ఎస్ వినతులు పెండింగ్ లేకుండా చూడాలని, అర్జీదారులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేవిధంగా పరిష్కరించాలని చెప్పారు. రెగ్యులరైజేషన్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే ప్రక్రియను తప్పులు దొర్లకుండా, పకడ్బంధీగా నిర్వహించాలని అన్నారు. రీసర్వే, అసైన్మెంట్, రెగ్యులరైజేషన్ ఆఫ్ హౌస్ సైట్స్ తదితర రెవెన్యూ అంశాలపై తహశీల్దార్లు, ఆర్ఎస్‌డిటిలు, ఎంపిక చేసిన విలేజ్ సర్వేయర్లు, విఆర్ఒలకు మధ్యాహ్నం వర్క్‌షాప్ నిర్వహించారు. సంబంధిత చట్టాలను, పాటించాల్సిన నిబంధనలను వివరించారు. కార్యక్రమాల్లో డిఆర్ఒ ఎస్.శ్రీనివాస మూర్తి, చీపురుపల్లి, బొబ్బిలి రెవెన్యూ డివిజనల్ అధికార్లు సత్యవాణి, రామ్మోహన్, సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రమణమూర్తి పాల్గొన్నారు.

సిబ్బందికి ఆసరాగా కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ

విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్‌లు అందజేసిన ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి-విజయనగరంకోట

మాట్లాడుతున్న ఎస్‌పి వకుల్ జిందాల్

పోలీసు సిబ్బందికి ఆర్థిక ఆసరాగా కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ నిలుస్తుందని ఎస్‌పి వకుల్ జిందాల్ అన్నారు. జిల్లా పోలీసు ఉద్యోగుల కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సర్వ సభ్య సమావేశం జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఎస్‌పి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తక్కువ వడ్డీతో కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా రుణాలను పొందే పోలీసు ఉద్యోగులు తమ పిల్లల చదువులు, వివాహాలు, గృహ నిర్మాణాలు, అత్యవసర వైద్య ఖర్చులకు వినియోగిస్తున్నారని తెలిపారు. కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా 2024-25 సంవత్సరంలో వచ్చిన ఆదాయ, వ్యయాలను, పోలీసు సంక్షేమానికి తీసుకున్న చర్యలను సొసైటీ సభ్యులకు ఎస్‌పి వివరించారు. పోలీసు ఉద్యోగులు తీసుకున్న సభ్యత్వం, సర్వీసు ఆధారంగా ఇప్పటికే రూ.3లక్షల నుండి రూ.5 లక్షలను వ్యక్తిగత రుణాలుగా అందజేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సొసైటీని మరింత అభివృద్ధి, ప్రగతి పథం వైపు నడిపించేందుకు సభ్యులు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. పోలీసు సంక్షేమంలో భాగంగా కో-ఆపరేటివ్ సభ్యత్వం కలిగిన ఉద్యోగుల పిల్లలు టెన్త్, ఇంటర్ పరీక్షల్లో 90శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన 40మంది విద్యార్థులకు రూ.1,87,500 నగదును స్కాలర్‌షిప్‌లుగా ఎస్‌పి అందజేశారు. ఉద్యోగుల పిల్లలతో జిల్లా ఎస్పీ మమేకమై, మంచి లక్ష్యాలను నిర్దేశించుకొని, జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. సమావేశంలో అదనపు ఎస్‌పి (అడ్మిన్) పి.సౌమ్యలత, ఎస్‌బి సిఐ ఆర్‌విఆర్‌కె చౌదరి, ఆర్ఐ ఎన్.గోపాలనాయుడు, ఇతర పోలీసు అధికారులు, కో-ఆపరేటివ్ సెక్రటరీ ఎం. నీలకంఠం నాయుడు, డైరెక్టర్లు, పోలీసు అసోసియేషను అడహక్ అధ్యక్షులు కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డ్రగ్స్ నియంత్రణకు సమన్వయంతో పని చేయాలి

జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎఎస్‌పి పి.సౌమ్యలత అన్నారు. మంగళవారం అధికారులతో సమన్వయ సమావేశాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలో ఈ సందర్భంగా అదనపు ఎస్‌పి పి.సౌమ్యలత మాట్లాడుతూ - మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా విజయనగరంను తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఇందుకు ప్రతీ శాఖ తమవంతు పాత్రను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో గంజాయి, మత్తు, మాదక ద్రవ్యాలను నియంత్రించుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈగల్ అనే ప్రత్యేక విభాగాన్ని ప్రారంభించదన్నారు. ఈ బృందానికి ప్రతీ శాఖ తమవంతు సహాయాన్ని, సహకారాన్ని అందించాలన్నారు. గంజాయి అలవాటుపడిన వ్యక్తులను క్షేత్ర స్థాయిలో గుర్తించి, వారిని తిరిగి సన్మార్గంలో నడిపించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఒ యు.మాణిక్యం, డిఎస్‌జెఒ జి.మధుబాబు, ప్రొబిషన్ అండ్ ఎక్సయిజ్ ఆఫీసరు.శ్రీనాధుడు, ఎఇఎస్ ఎ.శ్రీరంగం పాల్గొన్నారు.

ఆశావర్కర్లకు చీరలు అందజేస్తున్న డిఎంహెచ్ఒ జీవనరాణి

పిహెచ్‌సిని సందర్శించిన డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-కొత్తవలస

మండలంలోని వియ్యంపేట పిహెచ్‌సిని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి ఎస్.జీవనరాణి మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణతో సమీక్ష నిర్వహించారు. పిహెచ్‌సి లక్ష్యాలు, సాధించనవి అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సిన్లు, ఇమ్యునైజేషన్, సిడిసర్వే, లేబర్ రూమ్, ఫార్మసీ స్టోర్, ల్యాబ్ టెస్టులు, రికార్డులు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆశావర్కర్లు, ఎఎన్ఎంల పనితీరు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆశావర్కర్లకు యూనిఫాం చీరలు అందజేశారు·

ప్రసన్నను అభినందిస్తున్న డిఇఒ యు.మాణిక్యంనాయుడు

కాంస్య పతక విజేతకు డిఇఒ అభినందనలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఆలిండియా సివిల్ సర్వీసెస్ ఖోఖో గేమ్‌లో కాంస్య పతకం సాధించిన వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రసన్నకు డిఇఒ యు.మాణిక్యం నాయుడు, డిప్యూటీ డిఇఒ వెంకటరమణ అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం అసోసియేషన్ ప్రెసిడెంట్ సన్యాసిరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థి శివను అభినందిస్తున్న పాఠశాల హెచ్ఎం డి.రాము

కుస్తీ పోటీలో శివకు రజత పతకం

ప్రజాశక్తి-గరివిడి

ఇటీవల రాజమండ్రిలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్- 19 కుస్తీ పోటీలలో గరివిడి మండలం కాపు శంభాం జెడ్‌పి హైస్కూలు 9వ తరగతి విద్యార్థి కిల్లంశెట్టి శివ రజిత పతకం సాధించాడు. ఈ సందర్భంగా శివను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రాము, వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం.ఉదయ్ కుమార్, గ్రామ సర్పంచ్ పి. సుశీలమ్మ, విద్యా కమిటీ చైర్మన్ పిన్నింటి రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు సంజీవరావు , పైల బలరాం, లెంక శ్రీరాములు తదితరులు అభినందించారు.

శర వేగంగా ఎయిర్‌పోర్టు పనులు

పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి-భోగాపురం

భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. నవంబర్‌లో 49శాతంగా ఉన్న పనులు నేడు 71శాతానికి పెరిగిందని, ఎర్త్ వర్క్స్ పూర్తి అయిందని తెలిపారు. భోగాపురం విమానాశ్రయం ఏర్పాటుపై సర్వత్రా ఆసక్తి నెలకొందని, భవిష్యత్‌లో అన్ని రకాల సదుపాయాలతో ఈ విమానాశ్రయం నిర్మిస్తున్నామని తెలిపారు. స్థానికంగానే స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎయిర్‌పోర్టు ఇతర ఎకనామిక్ కార్యక్రమాలను, వ్యాపార అభివృద్ధికి అవసరమైన శిక్షణ ఇస్తామని తెలిపారు. ఎయిర్‌పోర్టు ప్రారంభమయ్యే నాటికి తాజ్ గ్రూప్ హోటల్ కూడా ప్రారంభమయ్యేలా చూస్తామన్నారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయం, కళలు ఉట్టిపడేలా విమానాశ్రయం లోపల ఇంటీరియర్ డిజైన్ చేపడుతున్నట్లు తెలిపారు. విశాఖ ట్రాఫిక్ ను ప్రధాన అంశంగా పరిగణలోకి తీసుకున్నామని, వైజాగ్ పోర్ట్ నుండి మూలపేట పోర్టు వరకు కనెక్టివిటీ కోసం కొత్త డిపిఆర్‌లను తయారు చేశామని తెలిపారు. తీరప్రాంత అభివృద్ధి, పర్యటకాభివృద్ధికి అవకాశం ఉండేలా చూస్తామన్నారు. అనకాపల్లి, ఆనందపురం బైపాస్ రహదారిని భోగాపురం విమానాశ్రయానికి సరైన విధంగా కనెక్ట్ చేస్తామని తెలిపారు. ఈ విష్యంపైనా సిఎం చంద్రబాబు నాయుడు సూచనలతో సంబంధిత కేంద్ర మంత్రితో చర్చిస్తున్నామని అన్నారు. సర్వీస్ రోడ్ సమస్య ను కూడా ముఖ్యమంత్రి తో మాట్లాడి పరిష్కరిస్తామని తెలిపారు. పర్యటనలో రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్,ఎస్.పి వకుల్, ఆర్‌డిఒ కీర్తి, జిఎంఆర్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ ఐ.ప్రభాకర్ రావు , సిఇఒ కన్వర్ బి సింగ్ కర్ల , మేనేజర్ రామరాజు, సిడిఒ ఎం.కోటేశ్వర రావు, నాయకులు మట్ట అయ్యప్పరెడ్డి, ఉప్పాడ శివారెడ్డి, బైరెడ్డి ఎర్రప్పలనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శులు చురుకైన పాత్ర పోషించాలి : కమిషనర్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ నల్లనయ్య

ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాల అమలులో కార్యదర్శులు మరింత చురుకైన పాత్రను పోషించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎడ్యుకేషన్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ కార్యదర్శులు సమయపాలన పాటిస్తూ, రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ, పారదర్శక విధానాన్ని అవలంభించాలని అన్నారు. వసూలైన పన్నులను ఎప్పటికప్పుడు జమ చేయాలని చెప్పారు. ఈ విషయంలో నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. అందరూ సమిష్టి కషితో నగరపాలక సంస్థకు మంచి పేరుని తీసుకురావాలని చెప్పారు.

కుక్కలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు

నగరంలో కుక్కలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు, యాంటీ రాబిస్ టీకాలు వేసే ప్రక్రియ శత శాతం జరిగే విధంగా కృషి చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. మంగళవారం కొత్తపేటలో ఉన్న డాగ్స్ స్టెరిలైజేషన్ సెంటరును పరిశీలించారు. ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి తో కలిసి ఆ కేంద్రంలో ఇప్పటివరకు జరిగిన కుక్కల సంతాన నిరోధక శస్త్ర చికిత్సల వివరాలను అడిగి తెలుసుకున్నారు. శస్త్ర చికిత్సల అనంతరం కుక్కలకు అందుతున్న సదుపాయాలను గూర్చి ఆరా తీశారు. అనంతరం వివిధ ప్రాంతాలలో పర్యటించి పారిశుధ్య పనితీరును గమనించారు. నగరపాలక సంస్థ కార్యాలయ సమీపంలో ఉన్న అన్నా క్యాంటీన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో కుక్కలకు శతశాతం సంతాన నిరోధక చికిత్సలు, యాంటీ రాబిస్ టీకాలను వేయించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఇందుకోసం కొత్తపేటలో డాగ్స్ స్టెరిలైజేషన్ సెంటర్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

హోం కంపోస్ట్ విధానంపైఅవగాహన

హోం కంపోస్ట్ విధానం పట్ల ప్రజలు మరింత అవగాహన పెంచుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. ఆయన ఆదేశాలతో ప్రజారోగ్య సిబ్బంది పలు ప్రాంతాల్లో హోం కంపోస్ట్ విధానంపై అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ మొక్కలకు ఎరువుగా, నేల యొక్క భౌతిక రసాయన జీవ లక్షణాలను మెరుగుపరచడానికి ఉపయోగించే మిశ్రమాన్నే కంపోస్ట్ గా పరిగణించబడుతుందని అన్నారు. ఈ కంపోస్ట్ విధానాన్ని ప్రతి ఒక్కరూ తమ ఇళ్లల్లో సులభతరమైన పద్ధతుల్లో తయారు చేసుకోవచ్చ న్నారు. నిత్యం మనం వినియోగించే ఆకుకూరలు, పళ్ల వ్యర్థాలు వంటి వాటిని నిల్వ ఉంచి మట్టి మిశ్రమాన్ని కలుపుతూ ఉంటే కంపోస్ట్ గా మారి మొక్కలకు ఉపయుక్తమైన ఎరువుగా రూపాంతరం చెందుతుందని తెలిపారు.

నువ్వు పంటతో అధిక ఆదాయం

ప్రజాశక్తి - వేపాడ

నువ్వు పంటతో అధిక ఆదాయం పొందవచ్చునని మండల వ్యవసాయాధికారి యశ్వంత్ అన్నారు. మంగళవారం సోంపురం, వల్లంపూడి, ఎస్‌కెఆర్‌పురం రైతు సేవా కేంద్రాల వద్ద నువ్వుల్లో పిఎండిఎస్ కోసం విత్తనాలను సిద్ధం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తొలకరిలో వేసే నువ్వు పంటలతో పాటు ప్రకృతి వ్యవసాయం ద్వారా పిఎండిఎస్ కిట్స్ ఏడు రకాల విత్తనాలతో సిద్ధం చేశామన్నారు. ఒక కిట్టు ధర రూ.100 చొప్పున రైతు సేవా కేంద్రం ద్వారా అమ్ముతున్నామన్నారు. మండలంలో 5వేల ఎకరాలకు గాను 5వేల కిట్లు తయారు చేశామన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రకృతి వ్యవసాయంలో వ్యవసాయసాగు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రాజెక్ట్ మేనేజర్ స్వామినాయుడు, ఎస్ఎఫ్ ఏ వరప్రసాద్, శంకర్ ఇతర ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తంగుడుబిల్లి గ్రామస్తుల వితరణ

ప్రజాశక్తి - నెల్లిమర్ల

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి తంగుడుబిల్లి గ్రామస్తులు మంగళవారం ఆర్థిక వితరణ అందజేశారు. గ్రామానికి చెందిన ఏలూరు నారాయణస్వామి ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతూ ఆపరేషన్ చేయించుకొని ఇంటికి వచ్చారు. దీంతో గ్రామానికి చెందిన ఉద్యోగులు, పెద్దలు, యువకులు కలిసి మానవతా దృక్పథంతో రూ.85వేలు ఇచ్చి ఆర్థిక సహాయం అందజేశారు. బాధితుడు నారాయణ స్వామి భార్య ఇటీవల మృతి చెందడంతో రజక వృత్తి చేసుకొని జీవిస్తున్న బాధితుడు షుగర్ వ్యాధి బారిన పడి కాలు కూడా తొలగించడంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆసుపత్రికి వెళ్లి గ్రామ పెద్దలు, యువజన సంఘ సభ్యులు చేతులు మీదగా నగదు అందజేశారు.

రేపు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి - నెల్లిమర్ల

కొండవెలగాడ, రామతీర్థం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఈనెల 9న విద్యుత్ అంతరాయం కలుగుతుందని విజయనగరం టౌన్ డిఇఇ పి.త్రినాధరావు ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కొండవెలగాడ సబ్ స్టేషన్ 33/11 కెవి ఎస్ఎస్‌హెచ్ క్యూ ఫీడర్, పారసాం రూరల్ ఫీడర్ వ్యవసాయ కనెక్షన్ నిర్మాణం, పనుల పొడిగింపు, చెట్లు తొలగించడం, సాంకేతిక సమస్యలు పరిష్కారం కోసం సబ్ స్టేషన్ పరిధిలో కొండ వెలగాడ, చంద్రంపేట, ఎల్ఎన్‌పురం, తాళ్లపూడి పేట, టెక్కలి, తుమ్మలపేట, చినబూరాడపేట, పెదబూ రాడపేట పారసాం, గెద్దపేట, గుర్ల మండలం భూపాలపురం, ఆనందపురం గ్రామాల్లో బుధవారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని తెలిపారు. రామతీర్థం 11కెవి సబ్‌స్టేషన్ పరిధిలో కూడా ఆయా గ్రామాలకు బుధవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రకృతి వ్యవసాయంపై గ్రామ సభలు

ప్రజాశక్తి- కొత్తవలస

మండలంలోని గణిశెట్టిపాలెం, చీడివలస, గులివిందాడ గ్రామంలో ఎపిఎం ఎ. వెంకటరమణ సర్పంచుల ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ గ్రామ సభలు మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యకరమని అన్నారు. చీడివలస, గనిశెట్టిపాలెం సర్పంచులు చలుమూరి అప్పలనాయుడు, జామి ఈశ్వరరావు మాట్లాడుతూ పూర్వం పెద్దలు సాగు చేసిన వ్యవసాయ విధానం ఇప్పుడు రైతులు సాగు చేసే విధానం గురించి తెలియ జేశారు. పూర్వం పశువుల ఎరువులు పంట పొలాలకు వేసి వ్యవసాయం సాగు చేసేవారని, ప్రస్తుత పరిస్థితిలో రసాయన ఎరువులు పురుగు మందులు వాడకం వల్ల రైతు పండించే పంట విషపూరితమైందని చెప్పారు. ఆ పంటలు తినడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నామన్నారు. ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతిలో నవధాన్యాల సాగు పండించడం వల్ల రైతుకు ఖర్చు తగ్గి ఆరోగ్యమైన పంట పండించవచ్చని తెలిపారు. గ్రామ సభలు అనంతరం గ్రామంలో ర్యాలీలు నిర్వహించారు.

వడదెబ్బపై జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి- మెంటాడ

వడదెబ్బపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి లోకప్రియ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ వర్కర్ల దినోత్సవ సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో గర్భిణులు, బాలింతలకు సలహాలు ఇవ్వవలసిన బాధ్యత కార్యకర్తలపైనే ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు జరిగేటట్లు చొరవ తీసుకోవాలన్నారు. కుష్టు, క్షయవ్యాధి గ్రస్తులను గుర్తించి, వ్యాధులు విస్తరించకుండా చేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. వేసవిలో వడదెబ్బకు గురి కాకుండా ఉపాధి పనులు జరిగే ప్రదేశంలో వేతనదారులకు అవగాహన కల్పించాలని, ఒఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేపట్టే బాధ్యత ప్రతి ఆశా కార్యకర్తపై ఉందని ఆశా కార్యకర్తలకు ఆదేశించారు. క్షయ, కుష్టు వ్యాధులు విస్తరించకుండా వారి కుటుంబ సభ్యులకు ముందుగానే వ్యాక్సిన్లు వేయించాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఒ ఎస్.సత్యనారాయణ, సూపర్ వైజర్ రమణ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎపిఒగా రత్నమాల

ప్రజాశక్తి - గుర్ల

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎపిగా రత్నమాల మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన కామేశ్వరరావు దత్తిరాజేరు మండలం బదిలీపై వెళ్లారు. ఈ నేపథ్యంలో రత్నమాల పూసపాటిరేగ నుంచి గుర్ల బదిలీపై వచ్చి బాధ్యతల స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఉపాధి పథకం పనులు సక్రమంగా నిర్వహించే విధంగా బాధ్యతలు నిర్వర్తిస్తామని తెలిపారు.

క్రీడాకారులకు బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్లు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఇటీవల జరిగిన బ్లాక్ బెల్ట్ టెస్ట్ లో అర్హత పొందిన క్రీడాకారులకు మంగళవారం హోటల్ జిఎస్ఆర్ లో జరిగిన అభినందన కార్యక్రమంలో బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్లు మంగళవారం అందజేశారు. వి.రోహిణి, చరిష్మా, కె.నిత్య, డి.ప్రియవల్లి, దేవన్ ఫస్ట్ డాన్ బ్లాక్ బెల్ట్ సాధించారు. వి.కుశాల్, పి.పునీత్, ఎస్ సాత్విక్ , వై.ముఖేష్, టి.సంకీర్తన, వి.యశ్మిత, సూర్య, కె.సాహిత్య సెకండ్ డాన్ బ్లాక్ బెల్టుకు అర్హత సాధించారు. జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు గురాన అయ్యలు, రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ వేణుగోపాలరావు, సత్యఐటిఐ విద్యాసంస్థల కరస్పాండెంట్ అల్లు శ్రీకాంత్ క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో డి.ప్రసాద్, రాజేష్, కోచ్ యశస్విని పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ర్యాలీ

ప్రజాశక్తి- రాజాం

స్థానిక అంబేద్కర్ సెంటర్లో మంగళవారం మత్తు పదార్థాలు వాడడం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ క్రైమ్, ఆన్లైన్ బెట్టింగ్‌లకు వ్యతిరేకంగా టౌన్ సిఐ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వల్ల అనేక జీవితాలు నాశనం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు విద్యార్థులు యువత మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, లింకులు ఓపెన్ చేయడం వంటివి చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవికిరణ్, పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మరోసారి విచారణ

- అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యత లేని వస్తువులు పంపిణీపై లోక్ అదాలత్‌లో ఫిర్యాదు
- గతేడాది డిసెంబర్‌లో విచారణ
- తాజాగా మరోసారి కార్యకర్తలను విచారించిన ఆర్‌జెడి

ప్రజాశక్తి - భోగాపురం

భోగాపురం ఐసిడిఎస్ పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేసిన వివిధ వస్తువులు నాణ్యత లేదనే ఫిర్యాదుపై ఆశాఖ ఆర్‌జెడి చిన్మయిదేవి సోమవారం మరోమారు విచారణ జరిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రాజెక్టు సమావేశం పేరుతో పిలిపించి వారందరిని విచారించినట్టు తెలుస్తోంది. ఉదయం పదిన్నర నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విచారణ చేయడం విశేషం. భోగాపురం ఐసిడిఎస్ పరిధిలో 272 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఈ అంగన్‌వాడీ కేంద్రాలకు ఏటా వివిధ వస్తువులు కొనుగోలుకు ప్రభుత్వం మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలకు 2వేలు, మినీ అంగన్‌వాడీ కేంద్రాలకు వెయ్యి రుపాయలు చొప్పున కేటాయిస్తుంది. ఈ సొమ్ముతో ప్లాస్టిక్ బకెట్లు, దుప్పట్లు, చీపుర్లు, ఫినాయిల్, సబ్బు వంటివి కొనుగోలు చేయాల్సి ఉంటుంది. కాని గతంలో సిడిపిఒగా ఎస్తేరురాణి పనిచేసిన సమయంలో నాణ్యతలేని వస్తువులను సరఫరా చేశారంటూ ఓ వ్యక్తి ఏకంగా లోక్ అదాలత్‌లో కేసు వేసినట్టు తెలిసింది.

మళ్ళీ రెండోసారి విచారణ చేసిన ఆర్‌జెడి

ఇదే ఫిర్యాదుపై గతేడాది డిసెంబర్‌లో ఆర్‌జెడి విచారణ చేశారు. మండలంలో ఉన్న రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్ళి అక్కడ పంపిణీ చేసిన వస్తువుల నాణ్యతను సైతం పరిశీలించారు. వీటికి సంబంధించిన రికార్డులను ఆమె తన కార్యాలయానికి తీసుకువెళ్లి పరిశీలించారు. తాజాగా సోమవారం కూడా మరోసారి ఆమె విచారణకు వచ్చారు. విచారణ పేరుతో కాకుండా ప్రాజెక్టు సమావేశం పేరుతో అంగన్‌వాడీ కార్యకర్తలను పిలిపించారు. వీరంతా సమావేశమనుకొని వచ్చారు. కాని విచారణకు పిలిపించారని వారందరికి తరువాత అర్థమైంది. వచ్చిన అంగన్‌వాడీ కార్యకర్తలందరికి ఒక నమూనా కాగితం ఇచ్చి పేపరును అందజేశారు. గతంలో పంపిణీ చేసిన వస్తువుల నాణ్యత ఏవిధంగా ఉందని తెలియజేయాలని పేర్కొన్నారు. కాని వారంతా బాగున్నాయనే నమూనా పేపరులో నింపి ఇచ్చినట్లు తెలిసింది.

గతేడాది 300 కుర్చీలు నాణ్యత లేదని వెనక్కి

గతేడాది భోగాపురం ఐసిడిఎస్ కార్యాలయానికి సుమారు 300 కుర్చీలు వచ్చాయి. సమావేశాలు జరుగుతున్న సమయంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కిందన కూర్చుంటున్నారని ఉద్దేశంతో తీసుకువచ్చారు. కాని వీటి నాణ్యత బాగోలేదని అప్పట్లో వెనక్కి పంపించారు. ఇప్పటి వరకు మళ్ళీ అదే స్థానంలో కొత్త కుర్చీలు రాలేదు. విచారణ వ్యవహారంపై ఆర్‌జెడిని విలేఖరులు ప్రశ్నించగా అలాంటిదేమి లేదని ఆమె దాటవేశారు.

ఆధార్ కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి - రాజాం

మండలంలోని రాజయ్యపేట సచివాలయంలోని ఆధార్ ప్రత్యేక కేంద్రాన్ని ఎంపిడిఒ శ్రీనివాసరావు మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరుగుతున్న సర్వేలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు ఆయన హౌస్ హోల్డ్ జీవో సర్వే, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సర్వే, చైల్డ్ ఆధార్ నమోదు, వర్క్‌ఫ్రమ్ హోమ్ సర్వేలను పరిశీలించారు. అనంతరం సచివాలయం సిబ్బందితో కలిసి ఎనిమిదున్నర పిడిలను పరిశీలించారు. హౌస్ టాక్స్ కలెక్షన్, సిబ్బంది సమయపాలన సక్రమంగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా న్యాయవాదుల సంఘం ఎన్నిక

అధ్యక్ష, కార్యదర్శులు జి.సూరిదేముడు, బివిఎస్ రామారావు

ప్రజాశక్తి- శృంగవరపుకోట

ఎస్‌కోట న్యాయవాదుల సంఘం ఎన్నిక ఏకగ్రీవమైంది. స్థానిక బార్ అసోసియేషన్ హాలులో మంగళవారం జరిగిన ప్రత్యేక సమావేశానికి న్యాయమూర్తి సబ్బవరపు వాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘ ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సీనియర్ న్యాయవాది మామిడి చంద్రశేఖర్, మరో సీనియర్ న్యాయవాది ఎం.దురాప్రసాద్ మాట్లాడుతూ సంఘ అధ్యక్షుడుగా జి.సూరి దేముడు, కార్యదర్శిగా బీవీఎస్ రామారావు, కోశాధికారిగా బి.త్రిమూర్తులు, ఉపాధ్యక్షుడుగా బొడ్డు వెంకటరావు, సంయుక్త కార్యదర్శిగా బడబళ్ల రామకృష్ణ, మీడియా కార్యదర్శిగా డబ్ల్యు.ఎన్.శర్మ, లైబ్రరీ కార్యదర్శిగా ఆర్.సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా టీవీఆర్ మూర్తి, జి.చిట్టిబాబు, వసంత శ్రీనివాసరావు, బోని శివశేఖర్ బాబు, నెక్కల సత్యనారాయణ, వై.లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు. సంఘ అధ్యక్షుడు జి.సూరిదేముడు మాట్లాడుతూ న్యాయమూర్తి వాణి ఆధ్వర్యంలో శిథిలమైన భవనం నుండి పట్టణంలోని అద్దె భవనంలోకి కోర్టును తరలించే ప్రక్రియను విజయవంతంగా చేపట్టామన్నారు. మళ్లీ తనను సంఘ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న న్యాయవాదులకు ధన్యవాదాలు తెలిపారు. ఎల్లప్పుడూ న్యాయవాదుల కష్ట సుఖాల్లో ముందుంటానని, న్యాయవాదులు కూడా ఐకమత్యంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పూర్తి సహకారంతో న్యాయవాదుల ఇళ్ల స్థలాల మంజూరుకు, అనతి కాలంలోనే నూతన కోర్టు భవన నిర్మాణం పూర్తికి శాయశక్తులా కృషి చేస్తానని ప్రకటించారు. త్వరలోనే అద్దె కోర్టు ప్రాంగణంలో వాహనాల పార్కింగ్ షెడ్ నిర్మాణం చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు టీవీ సన్యాసిరావు, నానిగిరి తులసీదాసు, గేదెల ప్రకాష్, వారాది ఈశ్వరరావు, యలమంచిలి ప్రసాద్, అల్లు మహాలక్ష్మి నాయుడు (బుజ్జి), ఐలా ఉత్తరాంధ్ర కన్వీనర్ ఎం.అప్పారావు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన సంఘ సభ్యులు

యువత సేవా దృక్పథం కలిగి ఉండాలి

ప్రజాశక్తి- రేగిడి

యువత సేవయే పరమావధిగా భావించి, సేవా దృక్పథం కలిగి ఉండాలని జిఎంఆర్ ఐటి ప్రిన్సిపాల్ డాక్టర్ సిఎల్‌విఆర్‌ఎస్‌వి ప్రసాద్ అన్నారు. తాటిపాడు గ్రామంలో జిఎంఆర్ ఐటి రాజాం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గత ఏడు రోజుల నుంచి నిర్వహించిన సేవా కార్యక్రమాలు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలన్నారు. సేవా కార్యక్రమాల కోసం తమ కళాశాల తాటిపాడు గ్రామాన్ని ఎంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుత కాలంలో యువత తమ అమూల్యమైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారని, మనకు ఉచితంగా దొరికే ఈ అమూల్యమైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం తెలివైన లక్షణం అని అన్నారు. యువత జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ కొంత సమయాన్ని సమాజ సేవకు కేటాయించాలని కోరారు. సేవ చేయడంలో ఎంతో ఆనందం ఉంటుందని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన స్థానిక ఎమ్‌పియూపి స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కెవిఎస్. ప్రసాద్ ఈ 7రోజుల సేవా శిభిరంలో చేపట్టిన కార్యమాలను వివరించారు. మరొక్కసారి తమ గ్రామంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని సర్పంచ్ బాబురావు, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమాల్లో 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ సేవలు అందించడం అభినందనీయం అన్నారు.

మాట్లాడుతున్న జిఎంఆర్ ఐటి ప్రిన్సిపాల్ ప్రసాద్

సమస్యలపై ఎమ్మెల్యేలు చర్చించాలి

పౌర వేదిక అధ్యక్షులు భీశెట్టి బాబ్జి

ప్రజాశక్తి-విజయనగరం

బుధవారం జరిగే జెడ్‌పి సమావేశంలో జిల్లా సమస్యలపై ఎమ్మెల్యేలు చర్చించాలని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ప్రజాప్రతినిధులను కోరారు మంగళవారం పౌర వేదిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగోసారి జెడ్‌పి సమావేశం జరుగుతోందని, ఏనాడూ ప్రజా సమస్యలపై చర్చించడం లేదన్నారు. జిల్లాలో ప్రజలకు అత్యంత అవసరంగా జిల్లాకు కేన్సర్ ఆస్పత్రి అవసరమని, యువతకు ఉపాధి అవకాశాలు లేని పరిస్థితి నెలకొందని, విశాఖపట్నం వెళ్లే దారిలో జొన్నాడ వద్ద అనవసరంగా టోల్ గేట్ పెట్టి ప్రజలను దోచుకుంటున్నా ఎమ్మెల్యేలు, మంత్రి, ఇతర నాయకులు మౌనం వహించారని తెలిపారు. మూతపడ్డ భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ పై కనీసం చర్చ లేదని, జిల్లా లో రైతుల వద్ద నున్న మిగులు ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చెయ్యలేదని, మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారని, జిల్లాలో తాగు,సాగునీటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లేదని, విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని వీటన్నింటిపైనా ఎమ్మెల్యేలు చర్చించాలని కోరారు. ఇప్పటివరకు జరిగిన మూడు జెడ్పీ సమావేశాలకు కొంతమంది ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టారని, బుధవారం జరుగనున్న సమావేశానికైనా హాజరై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో పౌర వేదిక ప్రధాన కార్యదర్శి జలంత్రి రామచంద్ర రాజు, కార్యదర్శి తుమ్మగంటి రామ్మోహన్ రావు, త్యాడ ప్రసాదరావు పాల్గొన్నారు.

అండర్-19 క్రికెట్ జిల్లా జట్టు ఎంపిక

ప్రజాశక్తి- విజయనగరం టౌన్

స్థానిక విజ్జీ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న జిల్లా స్థాయి అండర్ 19 క్రికెట్ జట్టు ఎంపిక ప్రక్రియలో ఎంపి, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. గ్రౌండ్ పరిశీలనకు స్వయంగా ఎంపీ క్రికెట్ ఆడి, అక్కడున్న కోచ్ లకు సూచనలు చేశారు. అనంతరం సెలక్షన్స్ కు వచ్చిన క్రీడాకారులును కలిసి వారితో మాట్లాడి వారి ప్రతిభని అడిగి తెలుసుకున్నారు. జట్టులో స్థానం సంపాదించి, ఉన్నత స్థానాల్లోకి వెళ్లాలని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంపీ అసోసియేషన్ సెక్రటరీతో మాట్లాడుతూ ఎంపికలు చాలా పారదర్శకంగా జరగాలని, ప్రతిభ కలవారు ఎంపికైతే భవిష్యత్తులో దేశానికి మంచి జరుగుతుందని అన్నారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ రాంబాబు , ట్రెజరర్ వర్మరాజు , అసోసియేషన్ సభ్యులు, హెడ్ కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులతో మాట్లాడుతున్న ఎమ్‌పి అప్పలనాయుడు

పవన్ కోసం గిరిజనుల నిరీక్షణ

కాన్వాయ్ ఆపకుండా వెళ్లిపోయిన డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి- శృంగవరపుకోట

మండల పరిధిలో గల గిరిశిఖర దారపర్తి పంచాయతీకి చెందిన గిరిజనులు ఎంతో ఆశతో తమ సమస్యలను డిప్యూటీ సిఎంకు విన్నవించుకుందామని కొండ దిగి మండలంలోని కాపు సోంపురం జంక్షన్ వద్ద సోమవారం ఉదయం 7 గంటల నుండి మండుటెండలో ఎదురుచూసిన ఫలితం లేకపోయింది. వారి నివాస ప్రాంతాలకు రహదారి సౌకర్యాలు కల్పించాలని, మౌలిక సౌకర్యాలు కల్పించాలని, వాళ్ళ పంచాయతీ పరిధిలో మినీ హెల్త్ సెంటర్ నిర్మించాలని, నాన్ షెడ్యూల్ గిరిజనులను షెడ్యూల్ ప్రాంతాల్లో చేర్చాలని డిప్యూటీ సిఎంను కలిసి విన్నవించుకుందామని ఎదురు చూసినా ఆయన అక్కడ ఆగకుండా వెళ్లిపోవడంతో నిరాశ చెందారు. గిరిజనులు నివసిస్తున్న అన్ని గ్రామాలకు రహదారులు నిర్మించి, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని, ఉపాధి హామీ పనులు కల్పించాలని, బకాయి ఉన్న ఉపాధి బిల్లులు చెల్లించాలని, బకాయి ఉన్న హౌసింగ్ బిల్లులు చెల్లించాలని, ప్రతి గిరిజన కుటుంబానికి 35 కేజీలు బియ్యం ఇతర నిత్యవసర వస్తువులు 12 రకాలు ఇవ్వాలని కోరుదామని వచ్చిన గిరిజనులకు ఆయన కలిసే అవకాశం లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. పవన్ కాన్వాయ్ వెళ్లిన అనంతరం కాపు సోంపురం జంక్షన్ నుంచి దారపత్తి పంచాయతీ పరిధిలోగల రాయపాలెం, జారపర్తి, కురిడి, గోనపాడు, సెనగపాడు, గిరిజన గ్రామాల ప్రజలు సిపిఎం ఆధ్వర్యంలో ఎస్‌కోట ఎంపిడిఒ కార్యాలయానికి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చూసుకుంటూ ర్యాలీగా వెళ్లి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపిడిఒ సతీష్‌కి అందజేశారు. ఈ నెలాఖరికి సమస్యల పరిష్కారం దిశగా ఆలోసించాలని లేనిపక్షంలో ప్రజాప్రతినిధులు ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గాడి అప్పారావు, సిపిఎం మండల కార్యదర్శి మద్దిల రమణ, చిలికాని ముత్యాలు, దారపర్తి సర్పంచ్ సన్నిబాబు, మాజీ సర్పంచ్ ఎం బుచ్చన్న, పి ఎర్రయ్య, అరుణ్ కుమార్, జోషి, చందు, ఎం.రాము, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒకు వినతి పత్రాన్నిస్తున్న సిపిఎం నాయకులు

ఉపాధ్యాయులతో సమావేశం

ప్రజాశక్తి - వేపాడ

మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఇఒలు ఎం నాగభూషణ రావు, పి.బాల భాస్కర రావు మంగళవారం ఎంటిఎస్ ఉపాధ్యాయులకు సమావేశం ఏర్పాటు చేశారు. రానున్న విద్యా సంవత్సరానికి ఇప్పటి నుంచే తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకుని ఉపాధ్యాయ డైరీలు, లెసన్ ప్లాన్స్, వర్క్ బుక్ కరెక్షన్స్, పర్సనల్ మార్క్ రిజిస్టర్, టీచింగ్ నోట్స్ మొదలుకొని సిద్ధం చేసుకుని రానున్న అడ్మిషన్ డ్రైవ్‌లో ఉపాధ్యాయులతో పాటుగా విద్యార్థులను పాఠశాలలో చేర్పించడానికి కృషి చేయాలన్నారు.

పాఠశాలలు సందర్శన

మండలంలోని సోంపురం ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను ఎంఇఒలు సందర్శించారు. ఇందులో భాగంగా పాఠశాలలో జరుగుతున్న హిందీ పరీక్షలను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ హామీల అమలేది?

వైసిపి జిల్లా కార్యదర్శి అనంతం

ప్రజాశక్తి - చీపురుపల్లి

ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలెక్కడికి వెల్లాయని వాటిని అమలు చేయరా అని వైసిపి జిల్లా కార్యదర్శి ఇప్పిలి అనంతం కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎం.వరహాలనాయుడు, జిల్లా ప్రచార కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడులతో కలసి ఆయన మంగళవారం మాట్లాడారు. ఎన్నికల ముందు 50 ఏళ్ల వయస్సు దాటిన వారు ఎంత మంది అర్హులుంటే అంత మందికి ఫెన్షన్లు ఇస్తామని అధికారంలోనికి వచ్చిన కూటమి నాయకులు ఆ హామీని మర్చిపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి 10 నెలలు గడుస్తున్నప్పటికీ చీపురుపల్లి మండలంలో వివిధ 60 ఏళ్ల వృద్ధులు, వికలాంగులు, వితంతువులతో పాటు మరికొన్ని కేటగిరీలకు సంబంధించి ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న 300 మందికి ఎందుకు ఇంత వరకు పెన్షన్లు మంజూరు చేయలేదని వారు ప్రశ్నించారు. పెన్షనర్ల సమస్యలపై ఈ నెల 10న చీపురుపల్లిలో మండల పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో వైసిపి యువజన విభాగం ఉపాధ్యక్షుడు బెల్లాన వంశీకృష్ణతో పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

గంట్యాడ: మండలంలోని నరవ గ్రామానికి చెందిన గేదెల అప్పలనాయుడు(50) ప్రమాదవశాత్తు గ్రామంలోని ఎర్ర చెరువులో పడి మంగళవారం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతునికి భార్య కుమార్తె, కుమారుడు ఉన్నారు.

సిఎంను కలిసిన కంది

డెంకాడ: సిఎం చంద్రబాబును తన కార్యాలయంలో టిడిపి సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర్‌రావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు అంశాలుపై చర్చించారు. ఆయన వెంట క్లస్టర్ ఇంఛార్జి పిన్నింటి రమేష్ నాయుడు ఉన్నారు.

ఉపాధి పనులు పరిశీలన

ప్రజాశక్తి- శృంగవరపుకోట

పట్టణంలోని పెద్ద వీధిలో గల రాజుల చెరువు వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధి కూలీలు ఎమ్మెల్సీ వద్దకు వచ్చి తమకి గత 8 వారాలుగా ఉపాధి హామీ వేతనాలు జమ కాలేదని చెప్పారు. అక్కడ ఉన్న మేట్లు కొన్ని సందర్భాల్లో సిగ్నల్స్ సరిగా లేకపోవటం వల్ల ఫోటోలు అప్లోడ్ చెయ్యలేకపోతున్నామని అందువల్ల మస్తర్లు అవ్వటం లేదని, ఆ సమస్య అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రస్థావించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముందుగా పంచాయతీ నిధులతో పెద్ద వీధిలో రామమందిరం వద్ద 104 వాహనానికి నిర్మించిన షెడ్డును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సండి సోమేశ్వరావు, వైస్ ఎంపిపి, రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి, సర్పంచ్ సంతోషికుమారి, వశి వెంకటరావు, భోజంకి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

17 మంది ఎంపిక

విజయనగరం : తోటపాలెంలోని సత్య డిగ్రీ కళాశాలలో హెటీరో ల్యాబ్ లిమిటెడ్ మంగళవారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో 17 మందిని వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేసింది. ఇందులో ఎంఎస్ సి ఆర్గానిక్ కెమిస్ట్రీ, డిగ్రీ విద్యార్థులకు రాత పరీక్ష, టెక్నికల్ రౌండ్, ఇంటర్వ్యూ నిర్వహించి 17మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు. ఈ ఎంపిక ప్రక్రియను హెటిరోల్యాబ్ మానవ వనరుల శాఖ అధిపతులు మణికంఠ, దీక్షిత్ నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులనుద్దేశించి కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, వాటికి అనుగుణంగా తయారై ఉండాలనిఅన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సాయి దేవ మణి, ఎన్‌సిసి ఆఫీసర్ కెప్టెన్ ఎం.సత్యవేణి, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ సూరపు నాయుడు, ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ లెఫ్టినెంట్ ఎం.ఉదయ్‌కిరణ్ పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

ప్రజాశక్తి దినపత్రికలో పనిచేసేందుకు ఈ క్రింది కేంద్రాల్లో ఆసక్తి గల విలేకరులు కావలెను

అర్హత : ఇంటర్ ఉత్తీర్ణత, జర్నలిజంపై ఆసక్తి, సమస్యలపై అవగాహన

-: విలేకరులు కావాల్సిన ప్రాంతాలు :-

విజయనగరం, గరివిడి, సంతకవిటి, సాలూరు, జియ్యమ్మవలస, గజపతినగరం రూరల్, కొత్తవలసరూరల్, పాలకొండ రూరల్

ఇంటర్వ్యూ : తేది: 18-04-24 శుక్రవారం ఉదయం 10 గంటలకు

సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు : 9490099164, 9490099156, 8331011960

ప్రజాశక్తి కార్యాలయం

అశోక్ బంగ్లా ఎదురుగా, ఆర్ అండ్ బి జంక్షన్, విజయనగరం

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT KOTHAVALASA
I.A.06/2023 IN O.S.119/2021

Between:
Melastri Prakash and other ......Petitioners/Plaintiffs
And:
Teegla Jaggarao and others ......Respondents/Defendants
To
Teegela Rama W/o late Sanyasayya Gupta Kothavalasa Village, Kothavalasa Mandal, Vizianagaram District.

Whereas the above named Petitioners/ defendants has instituted above Petition against you, you are hereby notice to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the Petition or who shall be accompanied by any person able to answer all such questions on **25th day of April, 2025 at 10-30 AM** to answer the claim in the Petition and at the day fixed for your appearance for final disposal of the Petition, you must be prepared and produce on that day all evidence and the documents upon which you intend to relied in support of your defense in the above Petition.

Take notices that in default of your appearance on that day; the above Petition will be heard and determined in your absence.

GALI ESWARARAO,
ADVOCATE, B.Com, B.L.,
Arigipalem Village, Sompuram Post,
L.Kota S.O, Vizianagaram District.
Cell No.9440110309

మహారాజశ్రీ చీపురుపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
E.P.13/2018, O S.47/2006

బిట్వీన్ :
పప్పల జ్ఞానేశ్వరరావు S/o లేటు అప్పలసూరి, హిందూ, వ॥ 54 సం॥రాలు, భైరిపురం గ్రామం, మెరకముడిదాం మండలం, విజయనగరం జిల్లా.
.......డిక్రీ హోల్డర్
మరియు :
1) గంట్యాడ అచ్చియ్య (died)
2) గంట్యాడ సన్యాసమ్మ (died)
3) రెడ్డి రమణమ్మ W/o అప్పలనాయుడు, వ॥ 45సం॥లు, హిందూ, గృహ కృత్యములు, సా॥ భైరిపురం గ్రామం, మెరకముడిదాం మండలం, విజయనగరం జిల్లా.
4) చందక చిన్న W/o వెంకటి, వ॥ 42సం॥లు, హిందూ, గృహ కృత్యములు, సా॥ భైరిపురం గ్రామం, మెరకముడిదాం మండలం, విజయనగరం జిల్లా.
.....జడ్జిమెంట్ డెటార్స్

వేలము ప్రకటన

పై నెంబరు EPలో JDRs నుండి DHRకు రావలసిన డిక్రీ బాకీకి గాను 1వ JDR తాలుకా ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తే 1-5-2025దీ ఉదయం గం॥ 10-30ల నుండి ఇస్తియారు షరతులకు లోబడి వేలము వేయబడును. సదరు షెడ్యూలు దాఖలా ఆస్థిని ఏవరైనా పాడదలచిన వారు **తే 1-5-2025దీ ఉదయం గం॥ 10-30ల**కు పై కోర్టువారి ఎదుట హాజరు కావలెను.

షెడ్యూలు

విజయనగరం జిల్లా, చీపురుపల్లి సబ్ డివిజన్, మెరకముడిదాం మండలం, గర్భాం గ్రామం బాపతు మెట్టు సర్వే నెం.48/16 సెం-69 ట్లుకు హద్దులు : **తూర్పు :-** పప్పల జ్ఞానేశ్వరరావు మరియు ఇతరుల మెట్టు భూమి, **దక్షిణ :-** పప్పల జ్ఞానేశ్వరరావు మరియు ఇతరుల మెట్టు భూమి, **పడమర :-** యడ్ల అప్పలస్వామి మరియు ఇతరులు మెట్టు భూమి, **ఉత్తరం :-** పప్పల అప్పలసూరినాయుడు మరియు ఇతరుల మెట్టు

DHR Value : Rs 50,000/-
Amin Value : Rs 3,45,000/-
JDRs Value : ఇవ్వలేదు.

(కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

యం.సూర్యనారాయణ
న్యాయవాది, చీపురుపల్లి
సెల్ : 9492542611
డిక్రీ హోల్డరు తరపు న్యాయవాది
చీపురుపల్లి